
రాంగ్‌రూట్‌పై ఇక 24/7 నిఘా

- కూకట్‌పల్లిలో అధునాతన సీసీ కెమెరాల ఏర్పాటు
- ఇప్పటికే హాట్‌స్పాట్‌లను గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు




శివానంద పునరావాస కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన అధునాతన సీసీ కెమెరా, ఎదురుగా రాంగ్‌రూట్‌లో వస్తున్న ఆటో

కూకట్‌పల్లి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ప్రధాన రహదారుల్లో కొందరు రాంగ్‌రూట్‌లో దర్జాగా వెళ్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. దీంతో రాంగ్‌రూట్ నివారణకు జంటనగరాల పరిధిలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. సైబరాబాద్ పరిధిలో రాంగ్‌రూట్‌లో ఎక్కువగా ప్రయాణిస్తున్న హాట్‌స్పాట్ మార్గాలను 250 వరకు ఇప్పటికే గుర్తించారు. అందులో భాగంగానే కూకట్‌పల్లి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో రాంగ్‌రూట్‌లో ఎక్కువగా వెళ్లే మార్గాలపై కన్నేశారు. కేపీహెచ్‌బీ నుంచి కూకట్‌పల్లి వైపు వెళ్లే జాతీయ రహదారిలో శివానంద పునరావాస కేంద్రం బాలాజీనగర్ వైపు వెళ్లేవారు ఎక్కువమంది రాంగ్‌రూట్‌లో వెళ్తున్నారు. అదే దారిలో ప్రమాదాలు కూడా చోటు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి.

ఇక చలాన్ కట్టాల్సిందే..

ట్రాఫిక్ పోలీసులు కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో వై జంక్షన్ వద్ద తప్పకుండా ట్రాఫిక్ పోలీసులు తమ విధులు నిర్వహిస్తూ ఉంటారు. అలాగే ఎక్కడైనా ట్రాఫిక్ ఇబ్బందులు వచ్చే అవకాశం ఉండడంతో సమాచారం అందిన వెంటనే ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటారు. కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసుల పరిధిలో ప్రధానంగా శివనంద పునరావాస కేంద్రం ఒకటికాగా మరొకటి మూసాపేట మెట్రోస్టేషన్ కంటే ముందు ఉన్న యూ టర్న్ వద్ద మూసాపేటవైపు వెళ్లే వాహనదారులు నిత్యం రాంగ్‌రూట్‌లో ఎక్కువగా ప్రయాణం చేస్తుంటారు. ఇవే కాకుండా యూ టర్న్ మరికొన్ని చోట్ల ఉన్నప్పటికి ప్రధాన రహదారిలో రాంగ్‌రూట్‌కు చెక్‌పెట్టేందుకు ట్రాఫిక్ పోలీసులు రంగం సిద్ధం చేశారు.

అధునాతన సీసీ కెమెరాల ఏర్పాటు

రాంగ్‌రూట్ వెళ్లేవారికి కళ్లెం వేయడానికే ట్రాఫిక్ అధికారులు సిద్ధమయ్యారు. ముంబయి జాతీయ రహదారిపైన శివానంద పునరావాస కేంద్రం ఎదురుగానే అధునాతన సీసీ కెమెరాను ఏర్పాటు చేశారు. రాంగ్‌రూట్ వెళ్తున్న వాహనాల నంబర్లను గుర్తించే టెక్నాలజీ ఉండటంతో ఇక 24/7 నిఘా ఉంటుంది. ట్రాఫిక్ సిబ్బంది ఎవరూలేరు.. మమ్మల్ని ఎవరూ గుర్తించలేరనుకుంటే పప్పులో కాలేసినట్లే.

రాంగ్‌రూట్ అరికట్టేందుకే..



కూకట్‌పల్లిలో రాంగ్‌రూట్‌లో వెళ్లే మార్గాలను ఇప్పటికే గుర్తించాం. అందులో ప్రధానంగా శివనంద పునరావాస కేంద్రం. వై జంక్షన్ దాటగానే ఉన్న యూ టర్న్‌లో మూసాపేట వైపు వెళ్లేవారు అధికంగా రాంగ్‌రూట్ ప్రయాణం చేస్తున్నారు. దాంతో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రమాదాలకు బాధ్యులైన వారిపై కూడా కేసులు నమోదు చేశాం. ట్రాఫిక్ నిబంధనలు ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవు.

\- ముత్తుయాదవ్, ట్రాఫిక్ సీఐ, కూకట్‌పల్లి

నేడు జీహెచ్‌ఎంసీలో ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి జరుగుతుంది. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలను జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే వాటి గురించి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

కాంగ్రెస్‌లోకి ఫతేనగర్ బీఆర్ఎస్ నేతలు



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న బండి రమేష్

ఫతేనగర్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో పేద ప్రజలకు పథకాలు మరింత చేరువవుతాయన్న నమ్మకం ప్రజల్లో కల్గిందని, అందుకే యువకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఫతేనగర్‌కు చెందిన కొందరు నాయకులు బాలానగర్ కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఉదయం కాంగ్రెస్‌లో చేరగా బండి రమేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వి.రాజశేఖర్, కె.విశ్వనాథ్, శ్రీకాంత్, శంకర్, నారాయణ, శ్రీకాంత్, నిషికాంత్, నరేంద్ర, శైలేంద్ర సింగ్, అరవింద్ తదితరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పుష్పమ్మ, డివిజన్ నాయకులు యూత్‌కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మోతీనగర్‌లో చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభం సందర్భంగా అతిథి వడ్డేపల్లి రాజేశ్వరరావును పూలమాలతో సత్కరిస్తున్న సభ్యులు

అల్లాపూర్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): మోతీనగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథిని హౌసింగ్ సొసైటీ, సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వడ్డేపల్లి రాజేశ్వరరావు 'మానవ సేవే మాధవ సేవ' అని, ఎండల తాపంతో దాహంగా ఉన్నవారికి దాహార్తిని తీర్చడం ఉత్తమ సేవయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘం అధ్యక్షుడి ఎన్నిక



ఎన్నికల్లో విజయం సాధించిన వినోద్‌కు అభినందనలు తెలుపుతున్న సభ్యులు

అల్లాపూర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): మోతీనగర్, స్నేహపురి కాలనీలో ఆదివారం సంక్షేమ సంఘం ఎన్నికలు జరిగాయి. రెండు సంవత్సరాలుగా అధ్యక్షుడుగా సేవలు అందిస్తోన్న బినోద్ యాదవ్‌నే మరలా సంఘం సభ్యులు మూడోసారి ఎన్నుకున్నారు. మొత్తం 568 సభ్యులు గల సంక్షేమ సంఘానికి పోలింగులో 400 ఓట్లు పోలవ్వగా 280 ఓట్లు వినోద్‌కు వచ్చాయి, ప్రత్యర్థి కె.నారాయణరెడ్డికి 119 ఓట్లు వచ్చాయి. ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించిన వినోద్‌ను సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.

విరిగిన పరికరాలు.. వ్యాయామం ఎలా?



గాయత్రినగర్ రాక్ గార్డెన్ పార్కులో విరిగిపోయిన ఎలిప్టికల్ వాకర్



మొరాయించిన 'ఏయిర్ వాకర్'

అల్లాపూర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): పార్కులు, గార్డెన్లను అభివృద్ధి చేసి ప్రజలకు ఫిట్‌పై అభిరుచి పెంపొందించే దిశగా పలు కాలనీల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. అయితే జిమ్‌లలోని పరికరాలు విరిగిపోయి ఉండటంతో తూ..తూ.. మంత్రంగా ఓపెన్ జిమ్‌లో వ్యాయామాలు కొనసాగుతున్నాయి. మహిళలు, వృద్ధులతో సహా యువకులు కూడా నిత్యం ఓపెన్ జిమ్‌లోని పరికరాలను ఉపయోగించుకుని ఫిట్‌నెస్ పట్ల తమకున్న ఆసక్తి తీర్చుకునేవారు. ఇదిలా ఉండగా కొన్ని పరికరాలు విరిగి ఉండటం, సరైన నిర్వహణ లేకపోవటంతో నిరాశ చెందుతున్నారు. అసలు పార్కులు ఉన్నవే అతి కొద్ది సంఖ్యలో, ఉన్నవాటిల్లో కూడా ఇలా ఓపెన్ జిమ్‌లలో వ్యాయామ పరికరాలు పనిచేయకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు ఓపెన్ జిమ్‌లోని పరికరాలను రిపేరు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

రాంచంద్రయ్యకు సన్మానం



రాంచంద్రయ్యను సన్మానిస్తున్న కార్పొరేటర్లు రవీందర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి

బాలానగర్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు పి. రాంచంద్రయ్యను ఫోరం సభ్యులు, కార్పొరేటర్లు ఘనంగా సన్మానించారు. హెచ్‌ఏఎల్ కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు ఆవులరవీందర్‌రెడ్డి, పండాల సతీష్‌రెడ్డి హాజరై రాంచంద్రయ్యను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్‌ఫోరంను ఏర్పాటుచేసిననాటి నుంచి సీనియర్ సిటిజన్‌లను ఆయన అందజేస్తున్న నిత్యావసర సరుకులు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని అన్నారు.

స్పీకర్‌కు వెంటనే క్షమాపణలు చెప్పాలి

- జగదీశ్‌రెడ్డిపై మండిపడిన కాంగ్రెస్ నాయకులు



ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండ చౌరస్తాలో జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు

హైదర్‌నగర్, మార్చి16 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అమర్యాదగా, అగౌరవంగా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. స్పీకర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ చౌరస్తాలో ఆదివారం డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎమ్మెల్యేగా పనికిరాడని, అతనికి ప్రజలు తగిన విధంగా బుద్ధిచెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు దొడ్ల రామకృష్ణగౌడ్, డివిజన్ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్యవంశం, డివిజన్ ఉపాధ్యక్షుడు రాజా, శ్రీనివాస్, గోపాల్, సుజాత, నారాయణ, జోసఫ్, భాగ్యరాజ్, శైలేష్, యాదగిరి, కలీం, రాములమ్మ పాల్గొన్నారు.

దళిత స్పీకర్‌ను గౌరవించాలని తెలియదా?



బాలానగర్ శోభనా సెంటర్ వద్ద మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

బాలానగర్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన నాటి నుంచి ఏం మాట్లాడాలో తెలియక పిచ్చి ప్రేలాపణలు చేస్తున్నారని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి మాజీ మంత్రి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. ఆయన వ్యాఖ్యలను తప్పు పట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో బాలానగర్ శోభనా సెంటర్ వద్ద కాంగ్రెస్ నాయకులంతా కలిసి జగదీశ్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, ఆయన స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకపై ఒళ్లు దగ్గర పెట్టుకుని విమర్శలు చేయాలని లేకుంటే పార్టీ శ్రేణులు తరమి కొడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట

- పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగిన వివాదం



సీఎం దిష్టిబొమ్మను దహనం చేయబోతున్న బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో నిరసన తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ రంగారావు, నాయకులు

హైదర్‌నగర్, మార్చి16(ఆంధ్రజ్యోతి): శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం వివేకానందనగర్ రిక్షాపుల్లర్స్‌కాలనీ చౌరస్తాలో పార్టీ సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంత్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, లింయ్య, అల్వాల భాస్కర్, రమేష్, చిరుమర్తి రాజు, దుర్గారావు, సురేష్, రవి పాల్గొన్నారు.

- **బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...**

మాజీమంత్రి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా రిక్షాపుల్లర్స్ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహం దగ్గర కార్యక్రమం చేయడానికి కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. అయితే అక్కడ అప్పటికే కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు ఒకరికొకరు ఎదురుపడటంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. పరస్పరం ఒకరినొకరు నెట్టుకున్నారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి బీఆర్ఎస్ కార్యకర్తలను దూరంగా పంపివేశారు. కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేసి తమపై జులుం చేయడాన్ని నిరసిస్తూ మాజీ కార్పొరేటర్ రంగారావు కార్యకర్తలతో కలిసి రోడ్‌పై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

వీకెండ్‌లో డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల జోరు

- సైబరాబాద్‌లో 315 కేసుల నమోదు



సైబరాబాద్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, మార్చి 16(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలను నడపొద్దని పోలీసులు హెచ్చరిస్తున్నా మందుబాబుల చెవికెక్కడం లేదు. వీకెండ్‌లో శనివారం రాత్రి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల్లో ఏకంగా 315 మంది మద్యం తాగి డ్రైవ్ చేస్తూ పట్టుబడ్డారు. వీరందరిపై కేసులు నమోదయ్యాయి. మియాపూర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో అత్యధికంగా 48 కేసులు, అల్వాల్ పీఎస్ పరిధిలో 28, మేడ్చల్, శంషాబాద్, రాజేంద్రనగర్ పీఎస్‌ల పరిధుల్లో 27 చొప్పున కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు.

233 మంది బైకర్లే..

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 233 ద్విచక్రవాహనదారులు మద్యం తాగి వాహనాలను నడిపినట్లు గుర్తించారు. అలాగే త్రీవీలర్ వాహనాల వారు 5, 4 వీలర్ వాహనాల వారు 71 మంది, భారీ వాహనాల వారు ఆరుగురు ఉన్నారని పోలీసులు తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరుస్తున్నామని తెలిపారు.

రేపు, ఎల్లుండి ఎంబీఏ అడ్మిషన్ కౌన్సెలింగ్

హైదరాబాద్ సిటీ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ఎం.బీ.ఏ/ ఎం.బీ.ఏ (హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్) అడ్మిషన్ కౌన్సెలింగ్ మార్చి 18, 19 తేదీల్లో నిర్వహించనున్నట్లు డా.బి.ఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డా.వై.వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. ఈనెల 9న నిర్వహించిన ఎంట్రన్స్ టెస్ట్ అర్హులు, ఐ-సెట్ 2024-25లో అర్హత సాధించిన అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని పేర్కొన్నారు. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు నిర్ధారిత ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు. వివరాల కోసం పోర్టల్ www.braouonline.in లేదా www.braou.ac.in వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చని విజ్ఞప్తి చేశారు.

సీఎంపై జగద్గిరిగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ నాయకులు

హైదర్‌నగర్, మార్చి16 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధ్యక్షుడు. మాజీ సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని సీఎం రేవంత్‌రెడ్డిపై శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జగద్గిరిగుట్ట పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఇటీవల ఒక సమావేశంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై స్ట్రేటర్.. స్ట్రెచర్ .. మార్చురీ.. వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేశారన్నారు. అలాగే మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేసినందుకు గాను ఫిర్యాదు చేశామన్నారు. ఆయన వెంట గొట్టిముక్కల పెద్ద భాస్కర్, మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, బాబు, సత్యనారాయణ, యశ్వంత్, జగదీష్‌గౌడ్, బాబు, ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జియో ట్యాగ్ సర్వేతో ఎన్నో లాభాలు



చందానగర్ సర్కిల్ కార్యాలయం

చందానగర్, మార్చి16 (ఆంధ్రజ్యోతి): చందానగర్, మార్చి16(ఆంధ్రజ్యోతి): గత సంవత్సరం జీహెచ్‌ఎంసీ, ఓ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఓ సర్వేను నిర్వహించింది. గ్రేటర్ హైదరాబాద్‌లో ఉన్న ప్రతి భవనాన్ని సులభంగా గుర్తించడానికి ప్రతి ఇంటికి ఒక నెంబర్ ఇచ్చే విధంగా సర్వే చేశారు. ఆ సర్వేను (జీఐఎస్) జాగ్రఫికల్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం అంటారు. దీంతో ప్రతి ఇంటికి డిజిటల్ డోర్ నెంబర్ ఇస్తారు. దీంతో ఆ ఇంటికి సంబంధించిన అంత సమాచారంను నెంబర్‌తో సులభంగా తెలుసుకునే అవకాశం ఉంది. గతంలో జీహెచ్‌ఎంసీలోని 150 డివిజన్లలో కాకుండా పైలెట్ ప్రాజెక్టుగా చందానగర్ సర్కిల్-21ను ఎంచుకుని డివిజన్‌లోని శ్రీరాంనగర్, శిల్పా ఎన్‌క్లేవ్, గౌతమీనగర్‌లో సర్వే నిర్వహించారు.

ప్రారంభంలో ఎన్నో అపోహలు

చందానగర్ సర్కిల్‌లో సర్వే ప్రారంభంలో అనేక అపోహలు ప్రజల నుంచి వచ్చాయి. అసలు ఈ సర్వే ఎందుకు చేస్తున్నారు? తమఆస్తికి సంబంధించిన సమాచారం స్వచ్ఛంద సంస్థకు ఎందుకు ఇవ్వాలి? బిల్డింగ్‌కు సంబంధించిన సమాచారంను ఆన్‌లైన్‌లో ఉంచితే ఆస్తికి ఏదైనా నష్టం వస్తుందా? బిల్డింగ్‌కు ట్యాగ్ నెంబర్ ఇస్తే ఏం లాభం ? అనే విషయాలను నివృత్తి చేయకపోవడంతో ప్రారంభంలో అనేక అపోహలు వచ్చాయి. బిల్డింగ్ ఫొటో, ఎన్ని అంతస్తులు ఉన్నాయి ? ఆదాయపు పన్ను డొమెస్టికా? కమర్షియలా? సర్వే అనంతరం పన్ను పెరుగుతుందేమో అనే అనేక అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తమయ్యాయి.

570 ఇళ్ల సర్వే పూర్తి

గత ఎడాది జీహెచ్‌ఎంసీ, జీయో ట్యాగ్ సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకుని చందానగర్ సర్కిల్-21 పరిధిలో నిర్వహించారు. శ్రీరాంనగర్, శిల్పా ఎన్‌క్లేవ్, గౌతమినగర్, చందానగర్‌లలో మొత్తం 570 ఇండ్లను సర్వే చేశారు. అందులో 32 ఇండ్ల సమాచారం సరైన విధంగా లేదు. నివాసం కోసం భవన నిర్మాణ అనుమతులు తీసుకొని వ్యాపార సముదాయలుగా మార్చుకున్నారు. కొన్ని భవనాలకు అనుమతులు కూడా లేవు. వాటికి ఇంటిపన్ను కూడా సరిగా లేదు. దీంతో జీహెచ్‌ఎంసీకి అదనంగా ఆదాయం కూడా సమకూరే అవకాశం ఉంది. 32 ఇండ్లను తిరిగి మూల్యాంకనం చేస్తే వాటి నుంచి ప్రభుత్వానికి సుమారు రూ:10.50 లక్షల ఆదాయం లభిస్తుందని అధికారులు అంటున్నారు.

పూర్తిస్థాయిలో జరిగితే లాభమే



జియో ట్యాగ్ సర్వేతో జీహెచ్‌ఎంసీకి కచ్చితమైన సమాచారంతో పాటు లాభం కూడా ఉంటుంది. చందానగర్ సర్కిల్ పరిధిలో మూడు కాలనీల్లో 570 ఇండ్ల సర్వే నిర్వహించగా 538 ఇండ్ల సమాచారం కచ్చితంగా ఉంది. 32 ఇండ్ల సమాచారం సరైన విధంగా లేదు. వీటిని తిరిగి అసెస్‌మెంట్ చేసినట్లయితే రూ.10.50 లక్షల ఆదాయం అదనంగా జీహెచ్‌ఎంసీకి చేకూరుతుంది.

\- మోహన్‌రెడ్డి, ఉప కమిషనర్, చందానగర్ సర్కిల్-21

ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

- ప్రగతి భవన్, మినిస్టర్ క్వార్టర్స్‌కు విద్యార్థులను తరలిస్తాం
- ప్రభుత్వానికి చెందిన అంగుళం భూమి అమ్మినా ఉపేక్షించం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



ఇందిరాపార్కు వద్ద జరిగిన విద్యార్థుల ధర్నాలో పాల్గొన్న ఆర్ కృష్ణయ్య తదితరులు

కవాడిగూడ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు వెంటనే నిర్మించకుంటే ప్రగతి భవన్, మినిస్టర్ క్వార్టర్స్, ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు హాస్టల్ విద్యార్థులను తరలిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం అంగుళం భూమి అమ్మినా ఉపేక్షించేది లేదన్నారు. హాస్టల్, గురుకులాల భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తే భవనాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం, తెలంగాణ యువజన విభాగం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, నీల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో కృష్ణయ్య పాల్గొన్నారు. 3 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న హాస్టల్, గురుకుల భవనాల అద్దెలు చెల్లించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలను ప్రజా అవసరాలకు వినియోగించాలే తప్ప వాటిని విక్రయించే హక్కు ఎవరికి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలను అమ్మే నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రధాని మోదీకి ఫిర్యాదు చేసి పార్లమెంటులో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని ఆయన హెచ్చరించారు. ధర్నాలో బీసీ సంఘాల నేతలు వేముల రామకృష్ణ, అనంతయ్య, మల్లేష్ యాదవ్, రవికుమార్, మణికంఠ, నిఖిల్, ఆశిష్‌గౌడ్, వందలాది మంది బీసీ హాస్టల్, గురుకుల విద్యార్థులు పాల్గొన్నారు.



ఆలయ బ్రహ్మోత్సవాలలో కళాకారుల నృత్యప్రదర్శన

వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

మియాపూర్, మార్చి16 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ ప్రశాంత్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో భాగంగా కళాకారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



రాజేష్ సమక్షంలో వ్యాపారికి నగదు బ్యాగును అందజేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

దొరికిన నగదు బ్యాగ్ పోలీసులకు అప్పగింత

నిజాయితీ చాటుకున్న యువకుడు

మియాపూర్, మార్చి16 (ఆంధ్రజ్యోతి): తనకు దొరికిన డబ్బులున్న బ్యాగ్‌ను పోలీసులకు అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు ఓ వ్యక్తి. మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల వివరాల ప్రకారం... మధుసూదన్‌రావు బంగారు నగల వ్యాపారి. మియాపూర్‌కు వచ్చి కస్టమర్ ఇంటికి వెళ్లి అడ్వాన్స్ తీసుకుని తిరిగి వెళ్తున్న క్రమంలో డబ్బుల బ్యాగును పడవేసుకున్నాడు. అతడి ఫోన్ కస్టమర్ ఇంటి వద్దే మరిచిపోవడంతో తిరిగి అతని ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో తాను డబ్బులు పోగొట్టుకున్న విషయాన్ని గుర్తించాడు. ఇదిలా ఉండగా ఆల్విన్ కాలనీ చౌరస్తాలో రాజేష్ అనే వ్యక్తికి రూ.500 నోట్లు మూడు కట్టలు ఉన్న బ్యాగు దొరకడంతో అతను నేరుగా మియాపూర్ ట్రాఫిక్ పోలీసులకు ఆ బ్యాగును అప్పగించాడు. ఇదే క్రమంలో వ్యాపారి మధుసూదన్‌రావు ట్రాఫిక్ పోలీసులను ఆశ్రయించాడు. దీంతో క్షుణ్ణంగా విచారించిన పోలీసులు రాజేష్, ఏఆర్‌సీపీ, ఎస్ఐ నవీన్‌కుమార్ ఆ నగదు బ్యాగును వ్యాపారికి అప్పగించారు. అతను రాజేష్‌కు, ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. రాజేష్ నిజాయితీని పోలీసులు అభినందించారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

గచ్చిబౌలి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని నేతాజీనగర్‌లో రూ.20 లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌ను కోరారు. అధికారుల పర్యవేక్షణలోనే పనులు జరగాలని, గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. నేతాజీ నగర్‌లో ఏ సమస్య వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కాలనీవాసులు రామేశ్వరమ్మ, రాంచందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

దుండిగల్ రైతులకు అండగా ఉంటా : ఎంపీ ఈటల

దుండిగల్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ రైతులకు అండగా ఉంటూ తమ భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ ఈటల రాజేందర్ తనను కలిసిన రైతులకు హామీనిచ్చారు. దుండిగల్ సర్వే నంబర్ 453, 454లలో ఉన్న రైతులతో మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎంపీ నివాసంలో సమావేశం ఏర్పాటు చేసి రైతుల సమస్యలను తెలియజేశారు. ఈటల స్పందిస్తూ ఈ విషయంలో హైకోర్టుకు వెళదామని, కోర్టు ఫీజులను తానే బరిస్తానని హామీనిచ్చారు. ఇప్పటికే గ్రామంలో 62 మంది రైతులకు అధికారులు నోటీసులు జారీ చేశారని, ఈ విషయంలో కూడా హైకోర్టు అడ్వకేట్‌తో చర్చించి కోర్టుకు వెళ్లాలని సూచించారు. రైతులకు ఈ విషయంలో అండగా ఉంటానని, మండల, జిల్లా అధికారులతో మాట్లాడామని ఆయన చెప్పారు. 40 ఎకరాలలో ఆర్డీఏకు కేటాయించిన భూమిని స్వాధీనం చేసుకునే సమయంలో కలెక్టర్‌తో మాట్లాడి, ఆ భూమిని సర్వే చేయించాలని చెప్పడం జరిగిందని ఎంపీ రైతులకు బరోసా కల్పించారు. ఈటల రాజేందర్‌ను కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర్, మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, నాయకులు, రైతులు ఉన్నారు.



సైబరాబాద్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

వీకెండ్‌లో డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల జోరు

సైబరాబాద్‌లో 315 కేసుల నమోదు

హైదరాబాద్ సిటీ, మార్చి 16(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలను నడపొద్దని పోలీసులు హెచ్చరిస్తున్నా మందుబాబుల చెవికెక్కడం లేదు. వీకెండ్‌లో శనివారం రాత్రి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల్లో ఏకంగా 315 మంది మద్యం తాగి డ్రైవ్ చేస్తూ పట్టుబడ్డారు. వీరందరిపై కేసులు నమోదయ్యాయి. మియాపూర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో అత్యధికంగా 48 కేసులు, అల్వాల్ పీఎస్ పరిధిలో 28, మేడ్చల్, శంషాబాద్, రాజేంద్రనగర్ పీఎస్‌ల పరిధుల్లో 27 చొప్పున కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు.

233 మంది బైకర్లే..

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 233 ద్విచక్రవాహనదారులు మద్యం తాగి వాహనాలను నడిపినట్లు గుర్తించారు. అలాగే త్రీవీలర్ వాహనాల వారు 5, 4 వీలర్ వాహనాల వారు 71మంది, భారీ వాహనాల వారు ఆరుగురు ఉన్నారని పోలీసులు తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరుస్తున్నామని తెలిపారు.

లింకు రోడ్డుకు మోక్షమెప్పుడో?

- రూ.21.34 కోట్ల నిధులు మంజూరైనా ముందుకు సాగని పనులు
- నల్లగండ్ల.. పాత ముంబయి రహదారి కోసం ఎదురుచూస్తున్న ప్రజలు

గచ్చిబౌలి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో లింకు రోడ్ల నిర్మాణాల అవసరం చాలా ఉంది. ఎందుకంటే ఇక్కడ విపరీతమైన రద్దీ, జనసాంద్రత కూడా ఎక్కువే. అందుకు అనుగుణంగా వాహనాల రద్దీకూడా ఎక్కువనే చెప్పవచ్చు. దీంతో రోడ్లపై తరచూ ట్రాఫిక్ జామ్‌లు నెలకొని, గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. దీంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు లింకురోడ్ల నిర్మాణాలు చేపడితే కొంతవరకైనా తగ్గించవచ్చని భావించి శేరిలింగంపల్లి వే అండ ర్‌పాస్‌లు, లింకురోడ్ల నిర్మాణాలు చేపట్టారు. అందులో భాగంగానే హఫీజ్‌పేట మంజీరా రోడ్డు నుంచి కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్ వరకు లింకురోడ్డు, మాదాపూర్ హైటెక్‌సిటీ నుంచి కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు మీదుగా జెన్‌టీయూ వరకు లింకు రోడ్డు వేశారు. అందులో భాగంగానే శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం ముందు గల పాత ముంబయి రహదారి నుంచి పెద్దచెరువు మీదుగా నల్లగండ్లలోని రత్నదీప్ సూపర్ మార్కెట్ వరకు లింకు రోడ్డు సుమారు 1.8 కి.మీ దూరం ఉంటుందని.. అందుకు నిర్మాణానికి సుమారు రూ.21.34 కోట్ల వ్యయం అవుతుందని అంచనాలు కూడా రూపొందించారు. దీనికి ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసింది. కానీ టెండర్ ప్రక్రియ జరిగినా పనులు ముందుకు సాగడం లేదు. 100 ఫీట్ల రోడ్డుగా, డివైడర్, సెంట్రల్ లైటింగ్, గ్రీనరీ, రెండువైపులా డ్రైనేజీ, ఫుట్‌పాత్‌లు నిర్మించాలని ప్రతిపాదించారు. నాలుగు లైన్ల రోడ్డుగా నిర్మించాలని.. రోడ్డు నిర్మాణం 9 నెలల్లో పూర్తిచేయాలని అధికారులు నిర్ణయించారు. అంతా అయిపోయినా ఇంకా పనులు ప్రారంభం కాకపోవడంతో స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని లింకురోడ్డును నిర్మించాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



శేరిలింగంపల్లి జోన్ కార్యాలయం నుంచి నల్లగండ్ల రత్నదీప్ సూపర్ మార్కెట్ వరకు గల లింకు రోడ్డు ఇదే

త్వరలో పనులు ప్రారంభం

నల్లగండ్ల లింకురోడ్డు నిర్మాణం విషయమై అందుకు సంబంధించిన అధికారులు రోడ్డును పరిశీలించారు. ఈ విషయంపై చర్చలు జరుగుతున్నాయి. త్వరలో పనులు ప్రారంభం అవుతాయి.

- శంకర్ సింగ్, శేరిలింగంపల్లి జోన్ సూపరింటెండెంట్ ఇంజనీర్

వెంటనే పనులు ప్రారంభించాలి



లింకురోడ్డు వేస్తే నల్లగండ్ల, తెల్లాపూర్, గోపన్‌పల్లి, పరిసర ప్రాంతాలు మరింత అభివృద్ధి కావడానికి ఆస్కారం ఉంది. ప్రత్యేకంగా దూరం తగ్గుతుంది. హైటెక్‌సిటీకి వెళ్లే ఐటీ ఉద్యోగులు నేరుగా వెళ్లే ఆస్కారం ఉంటుంది. ఈ ప్రాంతాల్లో ఎక్కువ శాతం గేటెడ్ కమ్యూనిటీలు ఉన్నాయి. ఇక్కడ లింకు రోడ్డు అవసరాన్ని గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలి.

- సత్యనారాయణ రెడ్డి, నల్లగండ్ల

వాదోపవాదాల మధ్య 'ఎంఐజీ' సర్వసభ్య సమావేశం

- సొసైటీలో నూతన సభ్యత్వం.. పాఠశాల నిర్వహణపై వాదనలు

భెల్‌కాలనీ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): సొసైటీలో నూతన సభ్యత్వం.. పాఠశాల నిర్వహణ, ఏకపక్ష నిర్ణయాలు, కాలనీ మిగులు స్థలాల పరిరక్షణ తదితర ప్రధాన అంశాలపై సభ్యుల వాదోపవాదాలు.. సూచనల నడుమ ఆదివారం భెల్ ఎంఐజీ కాలనీ ఫేజ్-1 సర్వసభ్య సమావేశం జరిగింది. కాలనీలోగల వాణీ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో సొసైటీ అధ్యక్షుడు పి.వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సభ్యుల సమావేశంలో పలు ప్రధాన సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా సొసైటీ కమిటీ పర్యవేక్షణలో నడుస్తున్న పాఠశాల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, జీతభత్యాలు తదితర అంశాలపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలపై తీవ్రస్థాయిలో వాదోపవాదాలు జరిగాయి. సొసైటీలో సభ్యత్వం ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి సభ్యత్వం ఇవ్వాలని పలుమార్లు కోరినప్పటికీ సొసైటీ మేనేజింగ్ కమిటీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలువురు సభ్యుల కుటుంబీకులు వచ్చి ఆందోళన చేపట్టారు. ఆరునెలల క్రితం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఇదే అంశంపై చర్చ జరిగిందని, త్వరలో దానిపై చర్యలు తీసుకుంటామని తెలిపి ఇప్పటి వరకు నూతన సభ్యత్వంపై ఎటువంటి ప్రక్రియ మొదలు పెట్టకపోవడంపై కాలనీ యువజన సంఘాల నాయకులు యశ్వంత్‌కుమార్, గిరిబాబు, పీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దిసేపు వాదోపవాదాలు జరగగా, సభ్యత్వంపై త్వరలో స్పష్టమైన ప్రకటన చేస్తామని సొసైటీ డైరెక్టర్లు హామీ ఇచ్చారు. సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షుడు నారాయణ, కోశాధికారి నీలకంఠం, మేనేజింగ్ కమిటీ సభ్యుడు సి.రాములు పాల్గొన్నారు.



సొసైటీలో సభ్యత్వం ఇవ్వాలంటూ ఆందోళన చేపట్టిన సభ్యులు



జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ నాయకులు

సీఎంపై జగద్గిరిగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు

హైదర్‌నగర్, మార్చి16(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధ్యక్షుడు. మాజీ సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని సీఎం రేవంత్‌రెడ్డిపై శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఆదివారం జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల ఒక సమావేశంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై స్ట్రేటర్.. స్ట్రెచర్.. మార్చురీ.. వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశారన్నారు. అలాగే మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేసినందుకుగాను ఫిర్యాదు చేశామన్నారు. ఆయన వెంట గొట్టిముక్కల పెద్ద భాస్కర్, మాచర్ల భద్రయ్య, అంజనేయులు, బాబు, సత్యనారాయణ, యశ్వంత్, జగదీష్‌గౌడ్, బాబు, ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్పీకర్‌కు వెంటనే క్షమాపణలు చెప్పాలి

- జగదీశ్‌రెడ్డిపై మండిపడిన కాంగ్రెస్ నాయకులు



హఫీజ్‌పేటలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు బాలింగ్ గౌతంగౌడ్



ఆల్విన్‌కాలనీ ఎల్లమ్మబండ చౌరస్తాలో జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు

హైదర్‌నగర్, మియాపూర్, చందానగర్, మార్చి16 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అమర్యాదగా, అగౌరవంగా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. స్పీకర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ చౌరస్తాలో ఆదివారం డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎమ్మెల్యేగా పనికిరాడని, అతనికి ప్రజలు తగిన విధంగా బుద్ధిచెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు దొడ్ల రామకృష్ణగౌడ్, డివిజన్ యూత్‌కాగ్రెస్ అధ్యక్షుడు సూర్యవంశం, డివిజన్ ఉపాధ్యక్షుడు రాజా, శ్రీనివాస్, గోపాల్, సుజాత, నారాయణ, జోసఫ్, భాగ్యరాజ్, శైలేష్, యాదగిరి, కలీం, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

దళిత స్పీకర్‌ను గౌరవించాలని తెలియదా

బాలానగర్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయిన నాటి నుంచి ఏం మాట్లాడాలో తెలియక పిచ్చి ప్రేలాపణలు చేస్తున్నారని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి మాజీ మంత్రి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. ఆయన వ్యాఖ్యలను తప్పు పట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో బాలానగర్ శోభనా సెంటర్ వద్ద కాంగ్రెస్ నాయకులంతా కలిసి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, ఆయన స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకపై ఒళ్లు దగ్గర పెట్టుకుని విమర్శలు చేయాలని లేకుంటే పార్టీ శ్రేణులు తరమి కొడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చందానగర్‌లో జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



స్టాలిన్‌నగర్‌లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు

జియో ట్యాగ్ సర్వేతో ఎన్నో లాభాలు

చందానగర్, మార్చి16 (ఆంధ్రజ్యోతి): చందానగర్, మార్చి16(ఆంధ్రజ్యోతి): గత సంవత్సరం జీహెచ్ఎంసీ, ఓ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఓ సర్వేను నిర్వహించింది. గ్రేటర్ హైదరాబాద్‌లో ఉన్న ప్రతి భవనాన్ని సులభంగా గుర్తించడానికి ప్రతి ఇంటికి ఒక నెంబర్ ఇచ్చే విధంగా సర్వే చేశారు. ఆ సర్వేను (జీఐఎస్) జాగ్రఫికల్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం అంటారు. దీంతో ప్రతి ఇంటికి డిజిటల్ డోర్ నెంబర్ ఇస్తారు. దీంతో ఆ ఇంటికి సంబంధించిన అంత సమాచారంను నెంబర్‌తో సులభంగా తెలుసుకునే అవకాశం ఉంది. గతంలో జీహెచ్ఎంసీలోని 150 డివిజన్లలో కాకుండా పైలెట్ ప్రాజెక్టుగా చందానగర్ సర్కిల్-21ను ఎంచుకుని డివిజన్‌లోని శ్రీరాంనగర్, శిల్పా ఎన్‌క్లేవ్, గౌతమీనగర్‌లో సర్వే నిర్వహించారు.



చందానగర్ సర్కిల్ కార్యాలయం

ప్రారంభంలో ఎన్నో అపోహలు

చందానగర్ సర్కిల్‌లో సర్వే ప్రారంభంలో అనేక అపోహలు ప్రజల నుంచి వచ్చాయి. అసలు ఈ సర్వే ఎందుకు చేస్తున్నారు? తమఆస్తికి సంబంధించిన సమాచారం స్వచ్ఛంద సంస్థకు ఎందుకు ఇవ్వాలి? బిల్డింగ్‌కు సంబంధించిన సమాచారంను ఆన్‌లైన్‌లో ఉంచితే ఆస్తికి ఏదైనా నష్టం వస్తుందా? బిల్డింగ్‌కు ట్యాగ్ నెంబర్ ఇస్తే ఏం లాభం ? అనే విషయాలను నివృత్తి చేయకపోవడంతో ప్రారంభంలో అనేక అపోహలు వచ్చాయి. బిల్డింగ్ ఫొటో, ఎన్ని అంతస్తులు ఉన్నాయి ? ఆదాయపు పన్ను డొమెస్టికా? కమర్షియలా? సర్వే అనంతరం పన్ను పెరుగుతుందేమో అనే అనేక అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తమయ్యాయి.

570 ఇళ్ల సర్వే పూర్తి

గత ఎడాది జీహెచ్ఎంసీ, జీయో ట్యాగ్ సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకుని చందానగర్ సర్కిల్-21 పరిధిలో నిర్వహించారు. శ్రీరాంనగర్, శిల్పా ఎన్‌క్లేవ్, గౌతమినగర్, చందానగర్‌లలో మొత్తం 570 ఇండ్లను సర్వే చేశారు. అందులో 32 ఇండ్ల సమాచారం సరైన విధంగా లేదు. నివాసం కోసం భవన నిర్మాణ అనుమతులు తీసుకొని వ్యాపార సముదాయలుగా మార్చుకున్నారు. కొన్ని భవనాలకు అనుమతులు కూడా లేవు. వాటికి ఇంటిపన్ను కూడా సరిగా లేదు. దీంతో జీహెచ్ఎంసీకి అదనంగా ఆదాయం కూడా సమకూరే అవకాశం ఉంది. 32 ఇండ్లను తిరిగి మూల్యాంకనం చేస్తే వాటి నుంచి ప్రభుత్వానికి సుమారు రూ:10.50 లక్షల ఆదాయం లభిస్తుందని అధికారులు అంటున్నారు.

పూర్తిస్థాయిలో జరిగితే లాభమే

జియో ట్యాగ్ సర్వేతో జీహెచ్ఎంసీకి కచ్చితమైన సమాచారంతో పాటు లాభం కూడా ఉంటుంది. చందానగర్ సర్కిల్ పరిధిలో మూడు కాలనీలల్లో 570 ఇండ్ల సర్వే నిర్వహించగా 538 ఇండ్ల సమాచారం కచ్చితంగా ఉంది. 32 ఇండ్ల సమాచారం సరైన విధంగా లేదు. వీటిని తిరిగి అసెస్‌మెంట్ చేసినట్లయితే రూ.10.50 లక్షల ఆదాయం అదనంగా జీహెచ్ఎంసీకి చేకూరుతుంది.

- మోహన్‌రెడ్డి, ఉప కమిషనర్, చందానగర్ సర్కిల్-21

ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి

- ప్రగతి భవన్, మినిస్టర్ క్వార్టర్స్‌కు విద్యార్థులను తరలిస్తాం
- ప్రభుత్వానికి చెందిన అంగుళం భూమి అమ్మినా ఉపేక్షించం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



ఇందిరాపార్కు వద్ద జరిగిన విద్యార్థుల ధర్నాలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తదితరులు

కవాడిగూడ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు వెంటనే నిర్మించకుంటే ప్రగతి భవన్, మినిస్టర్ క్వార్టర్స్, ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు హాస్టల్ విద్యార్థులను తరలిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం అంగుళం భూమి అమ్మినా ఉపేక్షించేది లేదన్నారు. హాస్టల్, గురుకులాల భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తే భవనాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం, తెలంగాణ యువజన విభాగం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, నీల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో కృష్ణయ్య పాల్గొన్నారు. 3 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న హాస్టల్, గురుకుల భవనాల అద్దెలు చెల్లించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలను ప్రజా అవసరాలకు వినియోగించాలే తప్ప వాటిని విక్రయించే హక్కు ఎవరికి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్థలాలను అమ్మే నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రధాని మోదీకి ఫిర్యాదు చేసి పార్లమెంటులో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని ఆయన హెచ్చరించారు. ధర్నాలో బీసీ సంఘాల నేతలు వేముల రామకృష్ణ, అనంతయ్య, మల్లేష్ యాదవ్, రవికుమార్, మణికంఠ, నిఖిల్, ఆశిష్‌గౌడ్, వందలాది మంది బీసీ హాస్టల్, గురుకుల విద్యార్థులు పాల్గొన్నారు.


ఎల్‌ఓసీలను అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేదలకు సీఎం సహాయ నిధి వరం : ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్‌కు చెందిన షైలారం భార్గవి, గాజులరామారం కు చెందిన అజత్ బేగంలు అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. వైద్యం చేయించుకునే స్తోమత లేకపోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆశ్రయించారు. స్పందించిన ఆయన భార్గవికి రూ.1.25 లక్షలు, షాజత్ అలీకి రూ.2 లక్షలను ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఎన్‌ఓసీ మంజూరు చేయించారు. ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న వారికి ఆర్థిక, ఆరోగ్య బరోసానిచ్చేది సీఎం రిలీఫ్‌ఫండ్ అని అన్నారు. పోలె శ్రీకాంత్, గుబ్బల లక్ష్మీనారాయణ, దుర్గారావు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

షాపూర్‌నగర్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ పేదవారి పాలిట వరమని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఆదివారం గాజులరామారం చిత్తారమ్మ దేవాలయంలో ఆయన అమ్మ వారికి పూజలు నిర్వహించి అర్హులైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఇటీవలే అనారోగ్యం బారినపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన కొట్టె రామాంజనేయులుకి రూ.40వేలు, సునవత్ శంకర్‌కి రూ.40వేల సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీలను అందజేశారు. ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రాంత ప్రజలపై ప్రత్యేక చొరవతో మన నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, అరుణ్, ఆంజనేయులు, శంకర్ పాల్గొన్నారు.

పుచ్చకాయతో.. ప్రయోజనాలెన్నో..


రైతు బజార్ వద్ద విక్రయిస్తున్న పుచ్చకాయలు


షాపూర్‌నగర్‌లో తోపుడుబండిపై పుచ్చకాయలు విక్రయిస్తున్న వ్యాపారి


సబ్‌స్టేషన్ వద్ద పుచ్చకాయల విక్రయాలు

- నియోజకవర్గంలో జోరుగా విక్రయాలు
- పోషకాలు పుష్కలం
- సహజ శీతలీకరణ లక్షణాలు

షాపూర్‌నగర్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): వేసవి కాలంలో వచ్చే పండ్లలో పుచ్చకాయ ముఖ్యమైంది. దీనిలో అనేక పోషక పదార్థాలు, విటమిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. పుచ్చకాయలో 90శాతం నీరు కలిగి ఉండడంతో ఈ కాయలను జ్యూస్ కూడా చేసుకొని తాగుతారు, పుచ్చకాయ గుజ్జుతో పాటు దీనిలోని విత్తనాలు కూడా ఎన్నో పోషకాలు కలిగిఉంటాయి. వేసవి తాపాన్ని తట్టుకొనేందుకు ఎక్కువ మంది పుచ్చకాల వైపు చూస్తున్నారు. పుచ్చకాయలు తినడం వలన శరీరానికి ఎంతో మేలుజరుగుతుంది. పుచ్చకాయలను కట్ చేసి ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో నిలువ ఉంచకూడదని నిపుణులు చేపుతున్నారు. దీనిపై బాక్టీరియా, వైరస్‌లు చేరి ఆహారాన్ని విషతుల్యం చేస్తాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పుచ్చకాయలు జోరుగా విక్రయిస్తున్నారు. ప్రధాన రహదారుల పక్కన, కూడళ్లలో, మార్కెట్‌లలో పుచ్చకాలు విరివిగా లభిస్తున్నాయి. నియోజకవర్గంలోని షాపూర్‌నగర్, సబ్‌స్టేషన్, రైతుబజార్, చింతల్, జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి, కొంపల్లి తదితర ప్రాంతాల్లో పుచ్చకాయల విక్రయాలు జోరుగా జరుగుతుంది.

పుచ్చకాయల్లో ఏ, బీ, సీ విటమిన్లతోపాటు పొటాషియం, లైకోఫెజ్, బీటా కెరాయిటిన్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో లైకోఫేజ్ అనే యాంటి ఆక్సిడెంట్ రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. పుచ్చకాయ కోసిన వెంటనే తినడం మంచిది. ఎక్కువ సేపు ఉంచితే దానిలో పోషకాలు తగ్గుతాయి. బాక్టీరియా వ్యాపించి ఫుడ్‌పాయిజన్ అయ్యే అవకాశం ఉంది. చిన్న పిల్లలు, వృద్ధులు ఇటు వంటివి తినడం మంచిదికాదు. కొన్ని గంటల్లోనే కడుపునొప్పి, విరేచనాలు అయ్యే ప్రమాదం ఉంది. వేసవిలో ప్రతిఒక్కరూ చల్లచల్లగా ఉండే పుచ్చకాయను తినేందుకు ఆసక్తి చూపుతున్నారు.

- పుచ్చకాయలో విటమిన్లు, ఖనిజాలు ఎక్కువ.
- వేసవి వేడి నుంచి ఉపశమనం పొందడానికి ఎంతో ఉపయోగం
- ఎక్కువ శాతం ఫైబర్ ఉండటంతో శ్వాసక్రియ, మెదడు ఎదుగుదలకు, చర్మ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుంది.
- అధిక శాతం నీరు ఉండటంతో శరీరానికి ఎంతగానో దోహదపడుతుంది.

100 గ్రాముల పుచ్చకాయలో పోషకాలు

కాలరీస్ 30 గ్రాములు, క్రొవ్వుపదార్థాలు 0.29గ్రా, మాంసకృత్తులు 0.69గ్రా, విటమిన్ సి 8.19 గ్రా, కాల్షియం 7 ఎంజీ, ఐరన్ 0.2 ఎంజీ, విటమిన్ డి 0. 19 ఎంజీ, మెగ్నీషియం 10 ఎంజీ

పుచ్చ గింజల్లో పోషకాలు

ఎండల నుంచి ఉపశమనం పొందడానికి పుచ్చకాయలను మించిన పండ్లు లేవు. దీనిలో దాదాపు 92శాతం నీరు ఉంటుంది. మన శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. పుచ్చకాయ తినేటప్పుడు గింజలను ఎక్కువమంది పడేస్తుంటారు. గింజల్లోనే ఎక్కువ పోషక విలువలు లభిస్తుంది. గింజల్లో ప్రోటీన్లు, విటమిన్స్‌తో పాటు మెగ్నీషియం, ఐరన్, పోటాషియం, కాపర్, జింక్, మాంగనీస్, ఒమేగా 3, ఒమేగా 6, ఫ్యాటి యాసిడ్స్ మెండుగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి.


కొంపల్లిలో జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


గండిమైసమ్మ చౌరస్తాలో జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీ.శ్రీనివాస్‌రెడ్డి

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కాంగ్రెస్ నాయకుల నిరసనలు

జోన్‌బృందం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు నిప్పులు చెరిగారు. అధిష్టానం పిలుపుమేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి పురపాలక సంఘం, కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, గండిమైసమ్మ చౌరస్తాలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. కొంపల్లిలో జరిగిన నిరసన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బి.ప్రశాంత్‌గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, కాంగ్రెస్ నాయకులు శివకుమార్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, ప్రసాద్, సుదర్శన్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, రహీం, అంజిలు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దుండిగల్ రైతులకు అండగా ఉంటా

- ఎంపీ ఈటల హామీ

దుండిగల్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ రైతుకు అండగా ఉంటూ మీ భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ ఈటల రాజేందర్ తనను కలిసి రైతులకు హామీనిచ్చారు. దుండిగల్ సర్వే నంబర్ 453, 454లలో ఉన్న రైతులతో మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎంపీ నివాసంలో సమావేశం ఏర్పాటు చేసి రైతుల సమస్యలను తెలియజేశారు. ఈటల స్పందిస్తూ ఈ విషయంలో హైకోర్టుకు వెళదామని, కోర్టు ఫీజులను తానే భరిస్తానని హామీనిచ్చారు. ఇప్పటికే గ్రామంలో 62మంది రైతులకు అధికారులు నోటీసులు జారీ చేశారని, ఈ విషయంలో కూడా హైకోర్టు అడ్వకేట్‌తో చర్చించి కోర్టుకు వెళ్లాలని సూచించారు. రైతులకు ఈ విషయంలో అండగా ఉంటానని, మండల, జిల్లా అధికారులతో మాట్లాడామని ఆయన చెప్పారు. 40 ఎకరాలలో ఆర్టీఏకు కేటాయించిన భూమిని స్వాధీనం చేసుకునే సమయంలో కలెక్టర్‌తో మాట్లాడి, ఆ భూమిని సర్వే చేయించాలని చెప్పడం జరిగిందని ఎంపీ రైతులకు బరోసా కల్పించారు. ఈటల రాజేందర్‌ను కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర్, మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, నాయకులు, రైతులు విజయసాయి, భానుప్రసాద్, యశ్వంత్, తలారి రాజ్‌కుమార్, శ్రీశైలం, పిట్ల సత్యనారాయణ, లక్ష్మణ్, మల్లేశం, నరేష్‌కుమార్, విష్ణు యాదవ్ ఉన్నారు.


బీజేపీ నాయకులతో కలిసి రైతులతో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్


కమిటీ సభ్యులతో కార్పొరేటర్ హేమలతా సురేష్‌రెడ్డి

కాలనీ అభివృద్ధికి కమిటీలు కృషి చేయాలి

జీడిమెట్ల, మార్చి 16(ఆంధ్రజ్యోతి): కాలనీల అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు కృషిచేయాలని సుభాష్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలతా సురేష్ రెడ్డి అన్నారు. ఆదివారం సుభాష్‌నగర్ డివిజన్‌లోని కృషికాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీ సభ్యులు కలిశారు. వీరిని శాలువాతో సురేష్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న పున్నారెడ్డి

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

షాపూర్‌గర్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): ఎండల వేడిమిని తట్టుకొనేందుకు వైద్యులు సూచిస్తున్న సలహాలను ప్రజలు అందిపుచ్చుకోవాలని ఎస్‌పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్, కాంగ్రెస్ కార్యదర్శి శౌరిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. శ్రీనివాస్‌నగర్ చౌరస్తాలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో చుట్టుపక్కల కాలనీల ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్‌గౌడ్, రషీద్‌బేగ్, రాజు, అబేద్, పవన్, జలీల్, శ్రీనివాస్‌గౌడ్, ముఖేష్, డాక్టర్లు సాయి స్వరూప్, రోహిత్, వెంకటసాయి, దినేష్‌సింగ్, మనోజ్, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంపై జగద్గిరిగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు

హైదర్‌నగర్, మార్చి16(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ అధ్యక్షుడు. మాజీ సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని సీఎం రేవంత్‌రెడ్డిపై శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జగద్గిరిగుట్ట పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఇటీవల ఒక సమావేశంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై స్ట్రేటర్.. స్ట్రెచర్ .. మార్చురీ.. వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేశారన్నారు. అలాగే మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేసినందుకు గాను ఫిర్యాదు చేశామన్నారు. ఆయన వెంట గొట్టిముక్కల పెద్ద భాస్కర్, మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, బాబు, సత్యనారాయణ, యశ్వంత్, జగదీష్‌గౌడ్, బాబు, ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జియో ట్యాగ్ సర్వేతో ఎన్నో లాభాలు

చందానగర్, మార్చి16 (ఆంధ్రజ్యోతి): చందానగర్, మార్చి16(ఆంధ్రజ్యోతి): గత సంవత్సరం జీహెచ్‌ఎంసీ, ఓ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఓ సర్వేను నిర్వహించింది. గ్రేటర్ హైదరాబాద్‌లో ఉన్న ప్రతి భవనాన్ని సులభంగా గుర్తించడానికి ప్రతి ఇంటికి ఒక నెంబర్ ఇచ్చే విధంగా సర్వే చేశారు. ఆ సర్వేను (జీఐఎస్) జాగ్రఫికల్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం అంటారు. దీంతో ప్రతి ఇంటికి డిజిటల్ డోర్ నెంబర్ ఇస్తారు. దీంతో ఆ ఇంటికి సంబంధించిన మొత్తం సమాచారాన్ని నెంబర్‌తో సులభంగా తెలుసుకునే అవకాశం ఉంది. గతంలో జీహెచ్‌ఎంసీలోని 150 డివిజన్లలో కాకుండా పైలెట్ ప్రాజెక్టుగా చందానగర్ సర్కిల్-21ను ఎంచుకుని డివిజన్‌లోని శ్రీరాంనగర్, శిల్పా ఎన్‌క్లేవ్, గౌతమీనగర్‌లో సర్వే నిర్వహించారు.

ప్రారంభంలో ఎన్నో అపోహలు

చందానగర్ సర్కిల్‌లో సర్వే ప్రారంభంలో అనేక అపోహలు ప్రజల నుంచి వచ్చాయి. అసలు ఈ సర్వే ఎందుకు చేస్తున్నారు? తమఆస్తికి సంబంధించిన సమాచారం స్వచ్ఛంద సంస్థకు ఎందుకు ఇవ్వాలి? బిల్డింగ్‌కు సంబంధించిన సమాచారంను ఆన్‌లైన్‌లో ఉంచితే ఆస్తికి ఏదైనా నష్టం వస్తుందా? బిల్డింగ్‌కు ట్యాగ్ నెంబర్ ఇస్తే ఏం లాభం ? అనే విషయాలను నివృత్తి చేయకపోవడంతో ప్రారంభంలో అనేక అపోహలు వచ్చాయి. బిల్డింగ్ ఫొటో, ఎన్ని అంతస్తులు ఉన్నాయి ? ఆదాయపు పన్ను డొమెస్టికా? కమర్షియలా? సర్వే అనంతరం పన్ను పెరుగుతుందేమో అనే అనేక అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తమయ్యాయి.

570 ఇళ్ల సర్వే పూర్తి

గత ఏడాది జీహెచ్‌ఎంసీ, జీయో ట్యాగ్ సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకుని చందానగర్ సర్కిల్-21 పరిధిలో నిర్వహించారు. శ్రీరాంనగర్, శిల్పా ఎన్‌క్లేవ్, గౌతమినగర్, చందానగర్‌లలో మొత్తం 570 ఇళ్లను సర్వే చేశారు. అందులో 32 ఇళ్ల సమాచారం సరైన విధంగా లేదు. నివాసం కోసం భవన నిర్మాణ అనుమతులు తీసుకొని వ్యాపార సముదాయలుగా మార్చుకున్నారు. కొన్ని భవనాలకు అనుమతులు కూడా లేవు. వాటికి ఇంటిపన్ను కూడా సరిగా లేదు. దీంతో జీహెచ్‌ఎంసీకి అదనంగా ఆదాయం కూడా సమకూరే అవకాశం ఉంది. 32 ఇళ్లను తిరిగి మూల్యాంకనం చేస్తే వాటి నుంచి ప్రభుత్వానికి సుమారు రూ.10.50 లక్షల ఆదాయం లభిస్తుందని అధికారులు అంటున్నారు.


చందానగర్ సర్కిల్ కార్యాలయం

పూర్తిస్థాయిలో జరిగితే లాభమే



జియో ట్యాగ్ సర్వేతో జీహెచ్‌ఎంసీకి కచ్చితమైన సమాచారంతో పాటు లాభం కూడా ఉంటుంది. చందానగర్ సర్కిల్ పరిధిలో మూడు కాలనీలల్లో 570 ఇళ్ల సర్వే నిర్వహించగా 538 ఇళ్ల సమాచారం కచ్చితంగా ఉంది. 32 ఇళ్ల సమాచారం సరైన విధంగా లేదు. వీటిని తిరిగి అసెస్‌మెంట్ చేసినట్లయితే రూ.10.50 లక్షల ఆదాయం అదనంగా జీహెచ్‌ఎంసీకి చేకూరుతుంది.

- మోహన్‌రెడ్డి, ఉప కమిషనర్, చందానగర్ సర్కిల్-21

గంజాయి తాగుతున్న యువకుల అరెస్ట్

నిజాంపేట్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): పార్కులో నిషేధిత గంజాయి తాగుతున్న ఐదుగురు యువకులను బాచుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రగతినగర్ ప్రాంతంలోని మిథిలానగర్ ఆర్ కె లేఅవుట్ డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలామ్ జీహెచ్‌ఎంసీ పార్కులో 15వ తేదీ సాయంత్రం 6.30 సమయంలో గంజాయి తాగుతున్నారని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ హరీష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గంజాయి తాగుతున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కంభం వేణుగోపాల్‌రెడ్డి (26), అర్వపల్లి దుర్గాప్రసాద్(19), జరపాల ప్రశాంత్‌నాయక్ (19), కె.థనూజా నాగకుమార్(20), కొంగర సాయిబాలాజీ(19)లను అదుపులోకి తీసుకుని విచారించారు. వీరంతా గౌలిదొడ్డి నుంచి గంజాయిని తీసుకువచ్చి తాగుతున్నట్టు నిర్ధారణకు వచ్చారు. వీరినుంచి 60గ్రాముల గంజాయిని, 6 సెల్‌ఫోన్లు, స్కూటీని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.


గంజాయి తాగుతూ పట్టుబడిన యువకులు


మీసేవా కేంద్రం ముందు వేసిన ఉల్లి బస్తాలు

మీసేవా ముందు ఇలా... వెళ్లేది ఎలా?

షాపూర్‌నగర్, మార్చి 16(ఆంధ్రజ్యోతి): మీసేవా కేంద్రం ముందు ఉల్లి, కూరగాయల బస్తాలు అడ్డుగా వేయడంతో కేంద్రానికి వచ్చే లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. షాపూర్‌నగర్ రైతుబజార్ ప్రాంగణంలో ఉన్న మీసేవా కేంద్రం ముందు దళారులు తిష్టవేయడంతో కేంద్రానికి వచ్చేవారికి ఇబ్బందిగా మారింది. మీసేవా అధికారులు రోజుల తరబడి ఉన్న బస్తాలను తీసివేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రజలు పలు అవసరాల నిమిత్తం ఈ కేంద్రానికి వస్తుండటంతో కేంద్రం ముందు వేసిన బస్తాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బస్తాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నేడు జంట సర్కిళ్లలో ప్రజావాణి

కుత్బుల్లాపూర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి నేరుగా సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.



ఉచిత హెల్త్ క్యాంప్

సూరారం డివిజన్ పరిధిలోని సంజయ్‌గాంధీనగర్‌లో ఉచిత హెల్త్ క్యాంపును స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆదివారం ప్రారంభించారు. ఈ క్యాంపుకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. కార్యక్రమంలో స్థానిక నాయకులు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

- షాపూర్‌నగర్, ఆంధ్రజ్యోతి


చింతల్ ఎల్లమ్మ దేవాలయం సమీపంలోని ఓ వ్యాపార సముదాయం ముందు రోడ్డుపై నిలిపిన వాహనాలు

ఎంత చెప్పినా పట్టించుకోరా..?

కుత్బుల్లాపూర్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని ప్రసూననగర్ నుంచి కాకతీయనగర్, సుదర్శన్‌రెడ్డినగర్, శ్రీనివాస్‌నగర్ అంతర్గత రహదారిలో ట్రాఫిక్ సమస్య నిత్యకృత్యమైంది. కనీసం సెట్ బ్యాక్‌లు వదలకుండా చేపట్టిన నిర్మాణాల్లో వ్యాపారాలు చేయడం వల్ల అక్కడికి వచ్చే వారి వాహనాలను రోడ్లపై నిలుపుతుండటంతో సమస్య ఉత్పన్నమవుతుంది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సమయంలో ఈ సమస్య వర్ణనాతీతం. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని, ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎండ వేడిని అధిగమిద్దాం


గొడుగుతో యువతులు

నిజాంపేట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): మండుతున్న ఎండలతో రోడ్లపైకి వెళ్లాలంటేనే ప్రజలు అల్లాడిపోతున్నారు. అయినా తప్పని పరిస్థితుల్లో వెళుతూ నానా ఇబ్బందులకు గురవుతున్నారు. నీడ కోసం గొడుగులు, టోపీలు, స్కార్ఫ్‌లు ఉపయోగిస్తూ ఎండను అధిగమించడానికి ప్రయత్నిస్తున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే కొందరు హెల్మెట్‌లు, గొడుగులు, పేపర్లను అడ్డం పెట్టుకుంటున్నారు. మార్చి నెల మధ్యలో ఎండలు విపరీతమయ్యాయి. మే నెలలో ఎలా ఉంటాయోనని భయమేస్తుందని పలువురు ఆందోళన చెందుతున్నారు.


బైక్‌పై వెళుతూ ఎండను అధిగమించే ప్రయత్నంలో యువత


స్కార్ఫ్, చేతి రుమాలు చుట్టుకుని వెళుతున్న వాహనదారులు


కూరగాయల వ్యాన్‌లో రక్షణగా చున్నీ చుట్టుకుని వెళుతున్న మహిళ